ఐసీయూలో రూపీ

- డాలర్ దెబ్బకు రోజుకింత పడిపోతున్న మారకపు విలువ
- మరో 4 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 85.15కు చేరిక

ముంబై, డిసెంబర్ 24: డాలర్ దెబ్బకు రూపాయి ఏమాత్రం నిలబడలేకపోతున్నది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా కరెన్సీతో పోల్చితే భారతీయ కరెన్సీ మారకం విలువ మళ్లీ ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది మరి. మంగళవారం మరో 4 పైసలు పడిపోవడంతో మునుపెన్నడూ లేనివిధంగా 85.15 వద్దకు చేరింది. దీంతో ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్‌లో గత 4 రోజులుగా రూపీ 85పైనే ఉంటున్నట్టైంది. గత గురువారం తొలిసారి 85 మార్కును దాటిన విషయం తెలిసిందే. సోమవారం కూడా 7 పైసలు నష్టపోగా.. ఈ రెండు రోజుల్లో 11 పైసలు కోల్పోయింది.

పతనం వెనుక..

డిసెంబర్ నెల ముగుస్తుండటంతో దేశీయ మార్కెట్‌లోని దిగుమతిదారులపై చెల్లింపుల ఒత్తిడి ఉంటుందని, ఈ క్రమంలోనే డాలర్లకు పెరుగుతున్న డిమాండ్.. రూపీని మరింత బలహీనపరుస్తున్నదని ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. పైగా జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రాబోతున్నారు. దీంతో మళ్లీ సుంకాల సమరం మొదలవుతుందన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఫలితంగా డాలర్ల కోసం భారతీయ దిగుమతిదారులు ఎగబడిపోతున్నారు. కాగా, ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరి దిశగా వెళ్తుండటం కూడా రూపీ కష్టాల్ని పెంచిందన్న అభిప్రాయాలూ ఉన్నాయి. ఇక దేశీయ మార్కెట్ల నుంచి ఆగని విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణలు సైతం పరిస్థితుల్ని ఇంకా దిగజార్చుతున్నాయి. మొత్తానికి రూపాయి పతనం.. దేశీయ దిగుమతుల్ని ఖరీదెక్కిస్తుండగా, ద్రవ్యోల్బణం, ద్రవ్య పరపతి, చివరకు దేశ ఆర్థిక వ్యవస్థల్నే ప్రమాదంలోకి నెడుతున్నది.

నేడు స్టాక్ మార్కెట్లకు సెలవు

క్రిస్మస్ సందర్భంగా బుధవారం స్టాక్, ఫారెక్స్, కమోడిటీ మార్కెట్లకు సెలవు. దీంతో ఈ వారం ట్రేడింగ్ 4 రోజులకు పరిమితమైంది. ఇదిలా ఉంటే మంగళవారం సెన్సెక్స్ 67, నిఫ్టీ 26 పాయింట్లు క్షీణించాయి.

జోరుగా ఎయిర్ ట్రాఫిక్

గత నెల దేశీయంగా 12% పెరిగిన ప్రయాణీకులు • నవంబర్‌లో 1.42 కోట్లుగా నమోదు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: దేశంలో విమాన ప్రయాణీకుల రద్దీ పెరిగింది. దేశీయంగా ఎయిర్ ప్యాసింజర్స్ గత నెల దాదాపు 12 శాతం పెరిగినట్టు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విడుదల చేసిన తాజా లెక్కలు చెప్తున్నాయి. దేశవ్యాప్తంగా ఆయా మార్గాల్లో భారతీయ సంస్థలకు చెందిన విమాన సర్వీసులు నవంబర్‌లో 1.42 కోట్ల మంది ప్రయాణీకులను మోసుకెళ్లినట్టు డీజీసీఏ వెల్లడించింది. ఈ ఏడాదితో పోల్చితే గత ఏడాది నవంబర్‌లో 11.90 శాతం తక్కువగా ప్రయాణీకులు నమోదయ్యారని పేర్కొన్నది. నాడు 1.27 కోట్లేనని తమ నివేదికలో డీజీసీఏ స్పష్టం చేసింది. ఇక ఈ ఏడాది అక్టోబర్‌లో విమాన ప్రయాణీకుల రద్దీ 1.36 కోట్లుగా ఉన్నది.

ఇండిగో టాప్

దేశీయ విమానయాన మార్కెట్‌లో ఇండిగో వాటా అత్యధికంగా 63.6 శాతంగా ఉన్నది. ఆ తర్వాత ఎయిర్ ఇండియా (24.4 శాతం), ఆకాశ ఎయిర్ (4.7 శాతం), స్పైస్‌జెట్ (3.1 శాతం), అలయెన్స్ ఎయిర్ (0.7 శాతం) ఉన్నాయి. వీటిలో అలయెన్స్ ఎయిర్ మినహా మిగతా సంస్థల వాటా గతంతో పోల్చితే పెరగడం గమనార్హం. ఇదిలావుంటే ఈ ఏడాది జనవరి–నవంబర్ మధ్య దేశీయ విమానయాన సంస్థలు చూసిన ప్రయాణీకులు 14.64 కోట్లుగా ఉన్నారు. నిరుడు ఇదే సమయంలో 13.82 కోట్లుగా ఉన్నారు. దీంతో వార్షిక వృద్ధి 5.91 శాతంగా ఉన్నది.

ఆన్ టైమ్‌లో..

దేశీయ ఎయిర్‌లైన్స్‌లో ఆన్ టైమ్ పర్ఫార్మెన్స్ (ఓటీపీ)పరంగా ఇండిగో 74.5 శాతంతో అన్నింటికంటే ముందున్నది. బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, ముంబై విమానాశ్రయాల్లో నమోదైన రికార్డులనుబట్టి షెడ్యూల్ ప్రకారం నవంబర్‌లో ఎక్కువగా ఇండిగో విమాన సర్వీసులే నడిచినట్టు తేలింది. ముందుగా ప్రకటించిన సమయానికే ప్రయాణీకులకు అత్యధిక ఇండిగో విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయని డీజీసీఏ తెలిపింది. ఈ విషయంలో ఆకాశ ఎయిర్ 66.4 శాతంతో రెండో స్థానంలో, స్పైస్‌జెట్ కూడా 62.5 శాతంతో ఫర్వాలేదనిపించింది. కానీ 58.9 శాతంతో అలయెన్స్ ఎయిర్, 58.8 శాతంతో ఎయిర్ ఇండియా చివర్లో నిలిచాయి. ఈ క్రమంలోనే గత నెల విమానాల ఆలస్యంతో సుమారు 2.25 లక్షల మంది ప్రయాణీకులు అసౌకర్యానికి గురైనట్టు డీజీసీఏ ప్రకటించింది. 624 మంది నుంచి ఫిర్యాదులు కూడా వచ్చినట్టు చెప్పింది. అలాగే విమానాల రద్దుతో 27,577 మంది ప్రయాణీకులు ప్రభావితమైనట్టు పేర్కొన్నది.

హైదరాబాద్‌దే హవా

ఈ ఏడాది పర్యాటకుల తాకిడి అత్యధికంగా ఉన్న నగరాల్లో హైదరాబాద్ ముందున్నదని తమ 'ట్రావెలోపీడియా 2024' వార్షిక నివేదికలో ఓయో తెలిపింది. మంగళవారం విడుదలైన ఈ రిపోర్టులో హైదరాబాద్ తర్వాతి స్థానాల్లో బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతా ఉన్నట్టు తేలింది. ఇక రాష్ట్రాలపరంగా ఉత్తరప్రదేశ్ మొదటి స్థానాన్ని నిలబెట్టుకున్నది. ఈ రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను చూసేందుకు ఎక్కువమంది టూరిస్టులు బుకింగ్ చేసుకున్నట్టు ఓయో తెలియజేసింది. మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకలకూ డిమాండ్ బాగానే కనిపించిందని పేర్కొన్నది. కాగా, ఆధ్యాత్మిక యాత్రల పరంగా చూసినట్లైతే పూరీ, వారణాసి, హరిద్వార్ ముందు వరుసలో ఉన్నాయి.

ఈ నెల 27న బ్రహ్మాండమైన విడుదల

సప్తగిరి 70 ఎంఎం ఏ/సి- ఆర్‌టీసి క్రాస్ రోడ్స్

ఏషియన్ కోణార్క్ - బిల్‌సుఖ్‌నగర్ | SVC శ్రీలక్ష్మీ ఎ/సి - కర్మన్‌ఘాట్
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి | AMB ఎఎంబి సినిమాస్ - గచ్చిబౌలి
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ | ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ | లక్ష్మీకళ సినీపైడ్ - మూసాపేట్

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సంత్రామాల్ - అత్తాపూర్ | ఎం.జె.ఆర్ - నారపల్లి
పీవీఆర్ ఆర్.కె - బంజారాహిల్స్ | సుధ - శాలిబండ | జిపిఆర్ - కూకట్‌పల్లి
పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | టీఎస్ఆర్ ఎ/సి - కొంపల్లి | ఏషియన్‌రాధిక - కాప్రా
పీవీఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | అపర్ణ సినిమాస్ - వల్లగండ్ల | సీసీఫ్లానెట్ ఎ/సి - కొంపల్లి
పీవీఆర్ వెక్షన్ మాల్ - కూకట్‌పల్లి | ఐనాక్స్ - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
పీవీఆర్ గరీలియా - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి | మీరజ్ సినిమాస్ - ఐడీఏపీఎల్
పీవీఆర్ పీవీఆర్ - ఎర్రమంజిల్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | మీరజ్ సినిమాస్ - చంద్రానగర్
పీవీఆర్ పీవీఆర్ - మూసారంబాగ్ | పత్మనెక్లెస్ మాల్ - కవాడిగూడ | రాధుపేంద్ర - మల్కాజ్‌గిరి
పీవీఆర్ ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి | అశోక ఎ/సి - వై.జంక్షన్ | లక్ష్మీనరసింహా - మియాపూర్
పీవీఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ | AMB ఎఎంఆర్ - మౌలాలి | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
పీవీఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | టివోలి - సికింద్రాబాద్
పీవీఆర్ PRISM మాల్ - గచ్చిబౌలి | MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సినీపోలిస్ లులు మాల్ - కూకట్‌పల్లి | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీపోలిస్ CCPL - మల్కాజ్‌గిరి | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ | షా కాంప్లెక్స్ - చింతల్
సినీపోలిస్ డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ | జెపి ఎ/సి - చందానగర్

తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ | విజేత 70 ఎ/సి - బోరబండ
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ | శ్రీరమణ 35 - అంబర్‌పేట్
సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ | సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
కోణార్క్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ | లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం | వెంకటేశ్వర - గుమ్మడిదల
అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్

వరంగల్ జిల్లా: జెమిని ఎ/సి - వరంగల్, వెంకట్రామ ఎ/సి - వరంగల్, పీవిఆర్‌యస్ఆర్ - వరంగల్, ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ, అశోక ఎ/సి - హన్మకొండ, శాంభవి ఎ/సి - కాజీపేట్, పద్మకళామందిర్ - జనగాం, ముకుంద్ - మహబూబాబాద్, కాకతీయ ఎ/సి - పరకాల, ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి, అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం జిల్లా: సాయిరామ్ ఎ/సి - ఖమ్మం, మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం, ఐడియ్ భాస్కర్ ఎ/సి- భద్రాచలం, తార్ ఎ/సి - పాల్వంచ, లలిత 70 ఎ/సి - ఇల్లందు, శాంతి 70 ఎ/సి - మధిర, సాయిబాలాజీ - సత్తుపల్లి

కరీంనగర్ జిల్లా: మ్యారడైజ్ సినిమాస్ - కరీంనగర్, ముక్తాఎఎశ్రీనివాస - కరీంనగర్, SVC ప్రతిమా - కరీంనగర్, శ్రీరామ ఎ/సి - జగిత్యాల, ఉర్మిళ ఎ/సి - గోదావరిఖని, పటరాజ్ 70 ఎ/సి - సిరిసిల్ల, అష్టపూర్ణ ఎ/సి - జమ్మికుంట, కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల, శ్రీరామ సినీమాస్ - సుల్తాన్‌బాద్, యస్ఆర్ శ్రీనివాస - మంథని

నిజామాబాద్ జిల్లా: ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్, పీవిఆర్ వేణు - నిజామాబాద్, ప్రియ దీలీప్ ఎ/సి - కామారెడ్డి, పీవిఆర్ జెఆర్ ఎ/సి - ఆర్మూర్, వెంకటేశ్వర - బాన్సువాడ

మహబూబ్‌నగర్ జిల్లా: వెంకటేశ్వర - మహబూబ్‌నగర్, సాంబబాబా ఎ/సి - షాద్‌నగర్, వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి, మల్లికార్జున్ ఎ/సి - గద్వాల్, రవి ఎ/సి - నాగర్‌కర్నూల్, అశోక 70 ఎ/సి - కల్వకుర్తి, పత్మలక్ష్మీ ఎ/సి- అచ్చంపేట్, భవాని ఎ/సి - కొత్తకోట, వెంకటరమణ ఎ/సి - జడ్చర్ల, శివసాయి ఎ/సి - వికారాబాద్, వెంకటరమణ ఎ/సి - మక్తల్

నల్గొండ జిల్లా: తిరుమల 70 ఎ/సి - నల్గొండ, శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ, విష్ణోస్ సినీస్టిక్స్ - మిర్యాలగూడ, వెంకటేశ్వర ఎ/సి - కోదాడ, విష్ణురామ్ సినిమాస్ - కోదాడ, జిహెచ్ఆర్ ఎ/సి- కోదాడ, ఏషియన్ తిరుమల - సూర్యాపేట్, అంజనార్ ఎ/సి - సూర్యాపేట్, మనోజ్ 70 ఎ/సి- దేవరకొండ, భద్రాత్రి ఎ/సి - భువనగిరి

GLOBAL CINEMAS



ENGLISH VERSION - IN 4DX AT
PVR-INOX - NEXUS MALL - KUKATPALLY | IRRUM MANZIL - KHAIRTABAD
ENGLISH VERSION - IN 3D & 2D
INDRA VENKATARAMANA PADMAVATHI - KACHIGUDA
PRASADS: LARGE SCREEN - NTR GARDENS | PRASADS MULTIPLEX - NTR GARDENS | AMB CINEMAS - GACHIBOWLI | PVR - INOX CINEMAS: - NEXUS MALL - KUKATPALLY | IRRUM MANZIL - KHAIRTABAD |INORBIT MALL - MADHAPUR | PRESTON PRIME - GACHIBOWLI | ICON - HITECH CITY | R.K.COMPLEX - BANJARAHILLS | PLAY HOUSE HYDERA- BAD NEXT GALLERIA - PUNJAGUTTA | HYDERABAD NEXT GALLERIA - MOOSRAMBAGH | CENTRAL MALL - PUNJAG UTTA | PRISM MALL - GACHIBOWLI | ATRIUM MALL- GACHIBOWLI | GVK MALL - BANJARA HILLS | MAHESHWARI PARMESHWARI MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE - KAVADIGUDA | MIRAJ CINEMAS : SHALINI SHIVANI - DILSUKHNAGAR | CENTRALMALL - BALANAGAR | CINETOWN - MIYAPUR | RAGHAVENDRA - MALKAJGIRI | CINEPOLIS: MANTRA MALL - ATTAPUR | LULU MALL - KUKATPALLY | DSL MALL - UPPAL | CCPL - MALKAJGIRI | TNR NORTH CITY - KOMPALLY | ASIAN CINEMAS: CINESQUARE - UPPAL | RADHIKA - KAPRA | M CUBE MALL - ATTAPUR | MJR SQUARE - NARAPALLY | SHIVAGANGA - DILSUKHNAGAR | CINEPLANET - KOMPALLY | GPR - KUKATPALLY | CINEMART - R.C.PURAM | JP CINEMAS - CHANDANAGAR | TIVOLI CINEMAS - SEC'BAD | APARNA CINEMAS - NALLAGANDLA | AAA CINEMAS - AMEERPET | PLATINUM MOVIE TIME - GACHIBOWL | PLATINUM MOVIE TIME - AMEERPET | MOVIEMAX AMR MALL - MOULALI | MOVIETIME CINEMAS SKYMALL - ERRAGADDA X ROADS | BVK VIJAYALAXMI - L.B.NAGAR
HINDI VERSION IN 3D & 2D
TARAKARAMA - KACHIGUDA | PRASADS MULTIPLEX - NTR GARDENS PVR - INOX CINEMAS: - IRRUM MANZIL - KHAIRTABAD HYDERABAD NEXT GALLERIA - MOOSRAMBAGH | CENTRAL MALL - PUNJAGUTTA MAHESHWARI PARMESHWARI MALL - KACHIGUDA | SATTVA NECKLACE - KAVADIGUDA | CINEPOLIS: MANTRA MALL - ATTAPUR | LULU MALL - KUKATPALLY| SUDHA - SHALIBANDA | DSL MALL - UPPAL | CCPL - MALKAJGIRI | TNR NORTH CITY - KOMPALLY | ASIAN CINEMAS: MUKTA A2 SENSATION - KHAIRTABAD | ASR SWAPNA CINEMAS - KATEDAN
TELUGU VERSION IN 3D & 2D
DEVI 70MM | SUDERSHAN 35MM (RTC X ROADS) | MAHALAXMI - KOTHAPET | AMB CINEMAS - GACHIBOWLI | PRASADS LARGE SCREEN - NTR GARDENS | PRASADS MULTIPLEX - NTR GARDENS | PVR - INOX CINEMAS: - NEXUS MALL - KUKATPALLY | R.K.COMPLEX - BANJARAHILLS GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE - KAVADIGUDA : MIRAJ CINEMAS : SHALINI SHIVANI - DILSUKHNAGAR | GEETHA - CHANDANAGAR | CENTRAL MALL - BALANAGAR | RAGHAVENDRA - MALKAJGIRI : CINEPOLIS: DSL MALL - UPPAL | TNR NORTH CITY - KOMPALLY : ASIAN CINEMAS: CINESQUARE - UPPAL | RADHIKA - KAPRA | M CUBE MALL - ATTAPUR | MJR SQUARE - NARAPALLY | SHIVAGANGA - DILSUKHNAGAR | CINEPLANET - KOMPALLY | LAXMIKALA CINEPRIDE - MOOSAPET | SHA SHEHANSHA - HMT ROAD CHINTAL | GPR - KUKATPALLY | CINEMART - R.C.PURAM | JP CINEMAS - CHANDA NAGAR | TIVOLI CINEMAS - SEC'BAD | AAA CINEMAS - AMEERPET | CINETOWN INDRA / NAGENDRA - MIYAPUR | MOVIETIME CINEMAS SKYMALL - ERRAGADDA X ROADS | PLATINUM MOVIE TIME - AMEERPET



పెస్కీ కాల్స్‌కు చెక్!

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: అవాంఛిత కాల్స్ లేదా ఆయాచిత వాణిజ్య ఎస్ఎంఎస్‌లు చెక్ పెట్టడానికి కేంద్రం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు, వచ్చే నెలలో వీటిని విడుదల చేయబోతున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖారే తెలిపారు. వాటాదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా రూపొందించిన ఈ మార్గదర్శకాలు టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ నిబంధనలకు అనుగుణంగా ఉంటుందని జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చెప్పారు. వ్యాపార సంస్థల పాత్రకు సంబంధించి మార్గదర్శకాల రూపకల్పనలో మంత్రిత్వ శాఖ కీలకంగా చర్చిస్తున్నదన్నారు.

క్విక్ కామర్స్‌తో కిరాణా స్టోర్లకు దెబ్బ

టెక్నాలజీ సహాయం అందించాలని కోరుతున్న రిటైలర్ల అసోసియేషన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: క్విక్ కామర్స్ సేవలనుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవాలంటే కిరాణా స్టోర్లకు వెంటనే మెరుగైన సాంకేతిక సేవలు అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రిటైలర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్ఆర్ఏఐ) కోరుతున్నది. క్విక్ కామర్స్ సేవలను ఇప్పటికే స్విగ్గీ, బ్లింకిట్, జెప్టోలు ప్రారంభించాయని, దీంతో కొనుగోలుదారులు ఇంటికే పరిమితమయ్యే అవకాశాలున్నాయని, ఈ నేపథ్యంలో కిరాణా దుకాణాదారులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉన్నదని, వెంటనే కేంద్రం జోక్యం చేసుకొని కిరాణా దుకాణాదారులకోసం ప్రత్యేకంగా టెక్నాలజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 42 రిటైల్ అసోసియేషన్ కింద 80 లక్షల మైక్రో, చిన్న మధ్యతరహా రిటైలర్లు ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే కిరాణా దుకాణాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని, నూతన కస్టమర్లను అవసరాలను తీర్చడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ఇప్పుడు క్విక్ కామర్స్ కూడా ప్రవేశించడంతో వీటిపై పిడుగుపడినట్లు అయిందని ఎఫ్ఆర్ఏఐ ప్రతినిధి మిశ్రా తెలిపారు. కిరాణా స్టోర్ల కంటే క్విక్ కామర్స్ సంస్థలు అధికంగా రాయితీలు ఇస్తున్నాయని, అతిపెద్ద గిడ్డంగులు, అధిక కస్టమర్లు కలిగివుండటంతో వీటిపై ప్రతికూల ప్రభావం పడనున్నదన్నారు. క్విక్ కామర్స్ సంస్థలు ప్రవేశించడంతో పోటీ మరింత పెరిగిందన్నారు.

హోండా నయా ఎస్‌పీ 160

ప్రారంభ ధర రూ.1.21 లక్షలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: ద్విచక్ర వాహన సంస్థ హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా.. దేశీయ మార్కెట్లోకి నయా బైకు 'ఎస్ పీ160'ని పరిచయం చేసింది. హై–టెక్ ఫీచర్‌తోపాటు అధిక పనితీరుతో రూపొందించిన ఈ బైకు కస్టమర్లకు నూతన రైడింగ్ అనుభవం కల్పించేవిధంగా తీర్చిదిద్దినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. రెండు రకాల్లో లభించనున్న ఈ హోండా ఎస్‌పీ 160 మాడల్ సింగిల్ డిస్క్ ధర రూ. 1,21,951 కాగా, డబుల్ డిస్క్ ధర రూ. 1,27,956గా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ త్సుత్సుము ఒటాని మాట్లాడుతూ..కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా ఈ నూతన ఎస్‌పీ160ని రూపొందించినట్లు, బ్లూటూత్ కనెక్ట్‌తో టీఎఫ్‌టీ డిస్‌ప్లే ఉండటంతో నావిగేషన్ ఆధారంగా తాము వెళ్లాలనుకున్న చోటికి సులభంగా చేరుకోవచ్చునన్నారు.

ఉద్యోగ కల్పనపై దృష్టి సారించండి

- ప్రధానికి ఆర్థిక వేత్తల సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: వచ్చే సార్వత్రిక బడ్జెట్‌లో తీసుకునే నిర్ణయాలపై ప్రధాన ఆర్థికవేత్తలతో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉద్యోగ కల్పన, వ్యవసాయక ఉత్పాదకత, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం కేటాయించే నిధులు పెంచాలని ఈ సందర్భంగా ప్రధానికి ఆర్థికవేత్తలు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు, భౌగోళిక రాజకీయ ఒత్తిళ్లు, ముఖ్యంగా యువతలో ఉపాధిని పెంపొందించే వ్యూహాలు, ఆయా రంగాల్లో స్థిరమైన ఉద్యోగాలు సృష్టించడం వంటి అనేక సమస్యలకు పరిష్కారం చూపాలని ఆర్థికవేత్తలు సూచించారు.

ఎలక్షన్ డ్యూటీ భత్యం ఏమైనట్టు?

- తొమ్మిది నెలలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు
- ప్రజావాణిలో దరఖాస్తు పెట్టినా అందని ప్రయోజనాలు

కోలన్‌సిటీ, డిసెంబర్ 24: పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు ఇప్పటికీ భత్యం అందలేదు. గత తొమ్మిది నెలలుగా ఎలక్షన్ డ్యూటీలకు సంబంధించి రావాల్సిన ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్నారు. జూన్‌లో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికలు జరగగా, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని దాదాపు 50మంది, రామగుండం రెవెన్యూ కార్యాలయం పరిధిలోని మరో 50కి పైగా ఉద్యోగులకు ఎన్నికల డ్యూటీలు వేశారు. రామగుండం ఎన్టీపీసీలో ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంకు ప్రస్తుత స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి దాదాపు 50కి పైగా ఉద్యోగులు దాదాపు 40రోజుల పాటు అక్కడే ఉంటూ విధులు నిర్వర్తించారు. ఇందుకు వారికి రమారమి ఒక్కొక్కరికి దాదాపు ₹8వేల భత్యం అందాల్సి ఉన్నది. అవి ఇప్పటికీ అతీగతి లేదు. కాగా, పక్కనే మంథని, పెద్దపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల విధులు నిర్వర్తించిన సిబ్బందికి గతంలోనే భత్యాల చెల్లింపులు జరిగాయి. కానీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు రామగుండం రెవెన్యూ కార్యాలయ పరిధిలోని ఉద్యోగులకు మాత్రం ఇప్పటివరకు ఎలక్షన్ డ్యూటీల డబ్బులు అందలేదు. ఈవిషయమై గతంలోనే స్థానిక ఇన్‌చార్జి కమిషనర్ అరుణశ్రీకి పలుమార్లు మొర పెట్టుకున్నారు. ఆమె సూచనల మేరకు గతంలో పెద్దపల్లి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. ఏడాది దగ్గర పడుతున్నా ఎన్నికల విధులకు సంబంధించి ప్రయోజనాలు అందడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల పరిధిలో పని చేసిన సిబ్బందికి చెల్లింపులు జరిగినప్పుడు రామగుండం నియోజక వర్గంలో పని చేసిన సిబ్బందికి ఎందుకు ఆలస్యం జరుగుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. కలెక్టర్ చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జీపీల విభజన చేయవద్దు

కమాన్‌పూర్, డిసెంబర్ 24: కొత్తగా గ్రామ పంచాయతీలను ప్రజాభిప్రాయం లేకుండా విభజన ప్రక్రియ నిర్వహించవద్దని బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎంపీడీవో లలిత, తహసీల్దార్ వాసంతికి వినతి పత్రం అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ శంకర్, నాయకులు బొమ్మగాని అనిల్‌గౌడ్, గుర్రం లక్ష్మీమల్లు, నీలం శ్రీనివాస్, తోట రాజ్‌కుమార్, రాజేశ్, తదితరులు ఉన్నారు.

ఖనిలో ఎగ్జిబిషన్ ప్రారంభం

గోదావరిఖని, డిసెంబర్ 24: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 2025 ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. ఇక్కడ కార్పొరేటర్ కల్వల శిరీష, సంజీవ్, మోహన్‌రావు, నాయకులు కాల్వ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, రాజిరెడ్డి, కొప్పుల శంకర్, రమేశ్, ఎగ్జిబిషన్ నిర్వహకులు ఎండీ అస్లాం, మేనేజర్లు శ్రీనివాస్, అంకిత్ గుప్తా, సాగర్ ఉన్నారు.

సీఎంపీఎఫ్ అమలు చేయాలి

రామగిరి, డిసెంబర్ 24: సింగరేణి కన్వేయన్స్ డ్రైవర్లకు సీఎంపీఎఫ్ అమలు చేయాలని మంగళవారం సీఐటీయూ అనుబంధ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్జీ–3 జీఎంకు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ బాంచ్ సెక్రటరీ అరవింద్, వేణుగోపాల్, ప్రభాకర్ ఉన్నారు.

మీ సేవా కేంద్రం ప్రారంభం

మంథని, డిసెంబర్ 24: స్థానిక కోర్టు ప్రాంగణంలో మీ సేవా కేంద్రాన్ని మంథని ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మూల స్వాతిగౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడు కే రఘోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది సువర్ణ చంద్రశేఖర్, న్యాయవాదులు శశికాంత్ కాచే, బోట్ల ఆంజనేయులు, సత్యనారాయణ, సదన్ కుమార్, శశి భూషణ్‌కాచే, బండ మాధురి, వేద వ్యాస్, కోర్టు సిబ్బంది ఉన్నారు.

జాగ్రత్తలు పాటిస్తేనే.. అధిక దిగుబడులు

**కూనారం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త సిద